


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :77 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ సోమవారం 22 డిసెంబర్ 2025

# ఎంజీఎన్ఆర్ఈజీఏ శకం సమాప్తం..

## -'వీబీ-జీ రామ్ జీ'కి రాష్ట్రపతి ఆమోదముద్ర

**-ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త చట్టం-రాష్ట్రపతి ఆమోదంతో అమల్లోకి వీబీ-జీ రామ్ జీ బిల్లు**
**-గ్రామీణ ఉపాధి పనిదినాలు 100 నుంచి 125కి పెంపు-ఇకపై నిధుల భారం కేంద్రం, రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో**
**-మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై విపక్షాల తీవ్ర ఆగ్రహం**
**-రాష్ట్రాలపై భారం మోపడానికే ఈ చట్టమంటూ కాంగ్రెస్ విమర్శ**

దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (%వీ+చీ=జు+ూా%) స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025'కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం ఆమోదముద్ర వేశారు.

'వీబీ-జీ రామ్ జీ'గా పిలిచే ఈ బిల్లు, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి కల్పించే కనీస పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు.

కొత్త చట్టంలో కీలక మార్పులు ఇవే..

'వీబీ-జీ రామ్ జీ' చట్టం కింద గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం అవసరం లేని పనులకు ముందుకువచ్చే ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల ఉపాధి కల్పన హామీ ఉంటుంది. ఈ చట్టంలో నిధుల కేటాయింపు విధానంలో ప్రభుత్వం భారీ మార్పులు చేసింది. ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీల వేతనాల భారాన్ని పూర్తిగా కేంద్రమే భరించేది. కానీ కొత్త చట్టం ప్రకారం ఇది కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో నడిచే పథకంగా మారింది. సాధారణ రాష్ట్రాల్లో కేంద్రం 60 శాతం నిధులు భరిస్తే, రాష్ట్రాలు 40 శాతం వాటా భరించాల్సి ఉంటుంది. ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలకు ఇది 90:10 నిష్పత్తిలో ఉండగా, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 100 శాతం నిధులను కేంద్రమే సమకూరుస్తుంది. వ్యవసాయ పనులకు కూలీల కొరత లేకుండా ఉండేందుకు, నాట్లు, కోతల సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల వరకు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటును కూడా కల్పించారు.

విపక్షాల తీవ్ర వ్యతిరేకత

ఈ బిల్లును పార్లమెంటులో డిసెంబర్ 18న విపక్షాల నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఇది ఒక నిరంకుశ చట్టం అని, గ్రామీణ పేదలకు అండగా నిలిచిన యూపీఏ హయాంలోని పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించాయి.

చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపి, ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కూడా ఈ చట్టం పేదల హక్కులను కాలరాస్తుందని, అధికారాలను కేంద్రీకృతం చేస్తుందని ఆరోపించారు.



ప్రభుత్వ వాదన ఏంటి?

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ మార్పులను సమర్థించారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాలకు అనుగుణంగా, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన, పారదర్శకత పెంచేందుకే ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, జియో-ట్యాగింగ్ వంటి సాంకేతికతతో పర్యవేక్షణ కట్టుదిట్టం అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొంది.

# సరళమైన చట్టాలతోనే దేశాభివృద్ధి సాధ్యం

భారతదేశాన్ని 'వికసిత భారత్'గా మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలంటే సరళమైన చట్టాలు, నమ్మకంపై ఆధారపడిన పాలన చాలా కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వ్యాపార విధానాలను సులభతరం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారానే సమ్మిళిత వృద్ధి సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. కర్ణాటకలోని విజయనగర జిల్లా హంపిలో ఆదివారం జరిగిన కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖల 'చింతన్ శిబిర్'లో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో రెండు మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, సీబీడీటీ, సీబీఐసీ చైర్మన్లు, ముఖ్య ఆర్థిక సలహాదారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రస్తుతం ఉన్న సంక్లిష్టమైన చట్టాలను సరళతరం చేయాలని, ప్రజలు, సంస్థలపై అనుమానంతో కాకుండా నమ్మకంతో కూడిన పాలన అందించాలని మంత్రి సూచించారు. పన్ను ఎగవేతలను గుర్తించడం, విధాన నిర్ణయాల్లో పారదర్శకత పెంచడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) వంటి టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై కూడా ఈ శిబిర్‌లో



చర్చించారు. విజయనగర సామ్రాజ్యం సాధించిన విజయాలను గుర్తుచేస్తూనే, ప్రస్తుత అభివృద్ధి సవాళ్లను ఎదుర్కోవాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, దేశ ఆర్థిక ప్రగతికి అవసరమైన సంస్కరణలను వేగంగా అమలు చేయడమే ఈ చర్చల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# చలి పంజాకు విలవిల్లాడుతున్న తెలంగాణ

**-రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పడిపోయిన ఉష్ణోగ్రతలు**
**-సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 4.5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు**
**-ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ 5 డిగ్రీల సమీపంలో ఉష్ణోగ్రతలు**
**-ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత అధికం**
**-అనేక ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఉష్ణోగ్రత**

తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. పలు జిల్లాలు చలి పులి పంజాకు చిక్కి విలవిలలాడుతున్నాయి. శనివారం ఉదయం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యంత తక్కువ ఉష్ణోగ్రత కావడం గమనార్హం. గత పదిహేను రోజులుగా ఈ ప్రాంతంలో చలి తీవ్రత అధికంగా ఉంది.

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సిర్పూర్(యు) మండలంలో 4.8 డిగ్రీలు, తిర్యాణి మండలం గిన్నెధరిలో 5.1 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లి(టి)లో 5.9 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సుమారు 60 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాయి.

ఇక నిజామాబాద్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ చలి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 8.2 డిగ్రీలు, కామారెడ్డి జిల్లా గాంధారిలో 7.4 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలో 8.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం వేళల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



# పార్టీనే అందరికీ సుప్రీం

**- పార్టీ ఆదేశాలను ప్రతిఒక్కరూ పాటించాలని నేతలకు దిశానిర్దేశం**

**- పెండింగ్ కమిటీలు, నామినేటెడ్ పదవుల భర్తీని వేగవంతం చేయాలని ఆదేశం**

పార్టీయే అందరికీ సుప్రీం అని, పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తు.చ.తప్పకుండా పాటించాలని ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల అమలు తీరును జోనల్ కోఆర్డినేటర్లు నిరంతరం పర్యవేక్షించాలని లోకేశ్ సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అనుబంధ కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా, మిగిలిన నామినేటెడ్ పదవులకు అర్హులైన అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లలో సమస్యలు ఎంతవరకు పరిష్కారమవుతున్నాయో నివేదిక తయారు చేయాలని కోఆర్డినేటర్లను లోకేశ్ కోరారు. డీడీఆర్సీ సమావేశం జరిగే రోజే జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ



కమిటీ సమావేశం జరుపుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాల నిర్మాణంపైనా ఇంఛార్జి మంత్రులతో చర్చించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పార్టీ కార్యకర్తలు, నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను చట్టపరంగా వేగంగా పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని లోకేశ్ భరోసా ఇచ్చారు.

# రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు: కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ కాలం తర్వాత ప్రెస్ మీట్ పెట్టారు. కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరించారు. రెండేళ్లు ఆగామని, ఇక ఆగేది లేదని, ఇకపై ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని అన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతోంది... ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఉపేక్షించేది లేదని, రాష్ట్రాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు ఎందుకు ముందుకు వెళ్లడంలేదు, ఎవరి కుట్ర ఉంది... ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతామని కేసీఆర్ హెచ్చరించారు. గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. పట్టిసీమ ద్వారా ఏపీ 80 టీఎంసీల గోదావరి నీటిని వాడుకుంటోందని అన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఆ 80 టీఎంసీలు ఇస్తామని ఏపీ చెప్పిందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటున్నాయని... బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరని విచారం వ్యక్తం చేశారు. 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. నాడు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని ఆరోపించారు. ఎంత దద్దమ్మ ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఇక మౌనంగా ఉండేదిలేదని, బహిరంగ సభలు నిర్వహించి నీళ్ల కోసం నిలదీస్తామని స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన మోసం నుంచి ఇప్పటికైనా బయటపడాలంటే, కొట్లాడి మన నీటి వాటా సాధించుకోవాలని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడని వెల్లడించారు. కానీ అభివృద్ధి పేరిట ఇష్టానుసారం పునాదిరాళ్లు వేశారే కానీ, అభివృద్ధి మాట మరిచారని విమర్శించారు. ఆ పునాది రాళ్లన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు పూర్తవుతుందని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఒక్క చుక్క నీరు కూడా పొలాల్లోకి పారలేదని, దాంతో పాలమూరు నుంచి ముంబైకి వలసలు పెరిగాయని వివరించారు. ఆనాడు తాను నిలదీయబట్టే చంద్రబాబు జూరాల ప్రాజెక్టు నిర్మించాడని కేసీఆర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఓ టీడీపీ ఎమ్మెల్యే బాంబులతో ఆర్డీఎస్ కాలువను పేల్చేశాడని తెలిపారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణకు పెద్ద శాపంలా మారిందని, మహబూబ్ నగర్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని కేసీఆర్ వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణకు శనిలా దాపురించిందని అన్నారు.



# రైతాంగానికి మేలు చేయడంలో కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిరూపించుకుంది : ప్రత్తిపాటి

**- పంట ఉత్పత్తుల నిల్వకోసం సకల హంగులతో జీడీసీఎంఎస్ భారీ గోదాము.**

**- జీడీసీఎంఎస్ యంత్రాంగం, రైతులకు మెరుగైన సేవల్ని పారదర్శకంగా అందించాలి.**

**- జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి నూతన గోదాము, దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

నరసరావుపేట అక్షర విజేత

రైతుల ప్రయోజనాల దృష్ట్యా, పంట ఉత్పత్తుల నిల్వకు ఉపయోగపడేలా రూ.5.60 కోట్లతో 2,600 టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాము..దుకాణ సముదాయం... ఇతర భవనాల్ని జీడీసీఎంఎస్ యంత్రాంగం ఎల్లప్పుడూ జిల్లా రైతాంగానికి అందుబాటులో ఉంచాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి సూచించారు. ఆదివారం ఆయన నరసరావుపేట సమీపంలో సత్తెనపల్లి రోడ్డులో జీడీ.సీ.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భారీ గోదాము, దుకాణ సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు కృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, డీ.సీ.ఎం.ఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబులతో కలిసి ప్రారంభించి, సభనుద్దేశించి మాట్లాడారు. సభ అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు**

వ్యవసాయానికి, రైతాంగానికి అండగా నిలుస్తున్న



కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులందరం రైతుల పక్షాన నిలుస్తున్నామని, వారి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీడీసీఎంఎస్ యంత్రాంగం రైతులకు సేవలదించడంలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు.

నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతోనే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పంచసూత్రాలను ప్రవేశపెట్టారని, రైతాంగం వాటిని తూ.చ తప్పక అమలు చేస్తే వ్యవసాయంలో ఎదుర్కొనే



ఒడిదొడుకుల్ని అధిగమించవచ్చన్నారు. విత్తనాలు, ఎరువులు సహా యాంత్రీకరణ పరికరాల అందజేత, మద్దతు ధర అమల్లో కూటమిప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిలుస్తోందన్నారు. జీడీసీఎంఎస్ విభాగం రైతులకు ఉపయోగపడే విధానాలు, నిర్ణయాలతో పారదర్శ కంగా సేవలు అందించాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, డీఎం హరిగోపాల్ , కూటమి నాయకులు, జిల్లా రైతు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట నియోజకవర్గంలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

చిలకలూరిపేట అక్షర విజేత



చిలకలూరిపేట నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిర్వహించారు.వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా చిలకలూరిపేటలో విడదల రజిని నివాసం వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు.

# నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి

జగ్గాపురం అక్షర విజేత



జగ్గాపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని విద్యార్థినులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి విద్యార్థినులకు, స్థానిక మహిళలకు తినిపించి, బ్రాహ్మణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసారు...

అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆలోచనలో ఆధునికతను, ఆచరణలో మానవీయతను జోడించి.. హెరిటేజ్ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వారు అందిస్తున్న సేవలు అమోఘం అని, స్ఫూర్తిదాయక నాయకురాలు నారా బ్రాహ్మణి ని, వారు చేస్తున్న సేవలు ఎంతోమందికి మార్గదర్శకం అని అన్నారు

# చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించండి: ప్రత్తిపాటి

**-తల్లిదండ్రుల కంటే పసివారితో ఎక్కువ సమయం గడపడం అంగన్ వాడీ సిబ్బంది అదృష్టం. - నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన మాజీమంత్రి.**

**- మహిళలకు సీమంతం, చిన్నారుల అక్షరాభ్యాసం, భోగిపండ్ల కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత

తల్లిఒడిని మించిన లాలన, ప్రేమ అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అందించాలని, అంగన్ వాడీ సిబ్బంది ప్రతి బిడ్డను కంటికి రెప్పలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం యడ్లపాడు మండలం జగ్గాపురంలో రూ.15 లక్షలతో నిర్మించిన నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.. అనంతరం అక్కడ నిర్వహించిన సీమంతం కార్యక్రమలో పాల్గొని మహిళలకు పసుపు-కుంకుమ, గాజులు, నూతన వస్త్రాలు అందించారు. తర్వాత చిన్నారులకు భోగిపళ్లు పోసి, వారితో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించండి**

అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్ని తమ సొంత బిడ్డల కంటే మిన్నగా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, తల్లిదండ్రుల వద్ద కంటే తమవద్దే పిల్లలు ఎక్కువ సేపు ఉంటారనే వాస్తవాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. చిన్నారుల్ని ఆడించి..లాలించి..వారికి విద్యాబుద్ధులు



నేర్పాలన్నారు. పసివారితో గడపడం దేవుడిచ్చిన వరంలా, గొప్ప అదృష్టంలా భావించాలని, ఎన్ని అసంతృప్తులు, చికాకులు ఉన్నా అన్నీ పక్కనపెట్టి, పిల్లల్ని ప్రేమగా అక్కున చేర్చుకోవాలన్నారు.

జగ్గాపురం సమస్యలు పరిష్కరిస్తామని, కూటమిప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు తప్పకుండా అందుతాయని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు, సమర్థత.. ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, స్వార్థపరులు, దోపిడీదారులైన రాజకీయ నాయకుల్ని నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రత్తిపాటి సూచించారు.



కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, మద్దినేని సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, మద్దూరి శ్రీనివాసరావు రెడ్డి, శివరాం కృష్ణ, సర్పంచి ముద్దన తులసమ్మ, స్థలదాత రామారావు, గ్రామ పార్టీ నాయకులు పోపూరి శ్రీనివాసరావు, షేక్ బుడే, అంగన్వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దర్భగూడెం లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం.



అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం మహా సభ ఏర్పాటు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో కామయ్యపాలెం దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ అనఘా నంద స్వామీజీ, జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ గడ్డమణగు సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త శ్రీమతి మాదిరాజు శారద, ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచార ప్రముఖ్ సిహెచ్ పివి మూర్తి,.. లు వేదిక మీద ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గోమాత పూజ, భరతమాత పూజ, చిన్నారి. దామిని శ్రే జ.. చే నృత్య రూపకం, హరే శ్రీనివాస్ వారిచే కోలాటం.. వంటి సంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో.. పులగం సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, శ్రీమతి రాజకుమారి, కంచర్ల పాండు, తెల్లం వెంకటేశ్వరరావు, ఊకా సూర్య చంద్ర రావు, తమ్మ న సాంబ, ఏలూరి చందు, బొంతు రామకృష్ణ,చాట్రాతి ప్రసాద్, కే ఎల్ ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు విశేషంగా పాల్గొన్నారు. వేదుల జనార్ధన రావు.

# ప్రజల ఆరోగ్య రక్షణే కూటమిప్రభుత్వ తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి

**- ముఖ్యమంత్రి చూపిన మార్గంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రజల అనారోగ్య సమసల్ని నయం చేస్తోంది : ప్రత్తిపాటి**

**- పేదలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు కాకూడదన్నదే ప్రత్తిపాటి ఫౌండేషన్ లక్ష్యం - రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ లభిస్తుందనే నిజాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి**

**-40వ ఉచిత మెగా కంటి-గుండె వైద్య శిబిరాన్ని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట అక్షర విజేత

ప్రజల కనీస అవసరాలు తీర్చడం, ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతని, పేదలు ఎలాంటి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై బాధపడకూడదన్న సదుద్దేశంతోనే ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు



ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రెండు చుక్కలతో జీవితాలను కాపాడుకోవచ్చనే వాస్తవాన్ని చిన్నారుల తల్లిదండ్రులు గ్రహించాలని, పల్స్ పోలియో ఆవశ్యకతను గుర్తించాలని ఆయన సూచించారు.

ఆదివారం పురుషోత్తమపట్నంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రి వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన 40వ ఉచిత కంటి-గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం పట్టణంలోని ఆదిఆంధ్రా కాలనీలో పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

**అనారోగ్య సమస్యలతో ప్రజలు బాధపడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం**

ప్రజల ఆరోగ్య రక్షణకోసం దేశచరిత్రలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా పాటుపడుతున్నారని, ఆయన చూపిన మార్గంలో తమవంతుగా నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవల్ని అందిస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఆరోగ్యరంగంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు. అనారోగ్య రహిత చిలక లూరిపేటే లక్ష్యంగా ప్రజలకు వైద్యసేవలు అందించడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ**

రాష్ట్రవ్యాప్తంగా 5 సంవత్సరాల లోపున్న 54 లక్షల మంది చిన్నారులకు కూటమిప్రభుత్వం పోలియో చుక్కలు వేయిస్తోందని, రెండు చుక్కలతో చిన్నారులకు జీవితాంతం రక్షణ లభిస్తుందనే నిజాన్ని ప్రతి తల్లీతండ్రీ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. పోలియో రహిత సమాజానికి అందరూ సహకరించాలని, ప్రభుత్వం చేపట్టే ప్రతి





కార్యక్రమాన్ని ప్రజలు హర్షిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, తోట బ్రహ్మస్వాములు, తోట రామ్మూర్తి, కంచర్ల శ్రీనివాసరావు, డాక్టర్ పెద్ది నవీన కృష్ణ, డాక్టర్ కిరీటి రతన్, డాక్టర్ రవి, మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీమ్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# చైత్ర శ్రీ, మణికంఠ రాజు ను ఆశీర్వాదించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

గణపవరం అక్షర విజేత



చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామానికి చెందిన కూరపాటి వెంకట నరసరాజు కుమార్తె, కుమారుని నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై, ఆ చిన్నారులు చైత్ర శ్రీ, మణికంఠ రాజు ను ఆశీర్వాదించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .

# పేటలో ఘనంగా కూరపాటి వారి నూతన వస్త్రబహూకరణ

**-ముఖ్య అతిథిగా జనసేన నేత మండలనేని చరణ్ తేజ**

చిలకలూరిపేట అక్షర విజేత

పట్టణంలోని కూరపాటి వారి నివాసంలో నిర్వహించిన చిన్నారుల నూతన వస్త్రబహూకరణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.చిన్నారులకు ఆశీస్సులు కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చైత్ర శ్రీ మరియు మణికంఠ రాజులకు నూతన వస్త్రాలను అందజేసి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు సరదాగా గడిపిన ఆయన, వారి ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలిపారు.చరణ్ తేజ తో పాటు జనసైనికులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఆదర్శ నేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

రామకుప్పం, అక్షరవిజేత :-

మండల పరిధిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం భారీగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కన్వీనర్ బాబు రెడ్డి జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు కార్యకర్తలు నాయకులు జై జగన్ జయహో జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ తన 5 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన గొప్ప నేత మాజీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు నాడు నేడు ద్వారా చరిత్ర సృష్టించాడని దేశంలో ఏ నాయకుడు చేయలేని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని జగనన్న పాలనలో విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ ను దేశానికి ఆదర్శంగా నాడు నేడు తో పాఠశాలలో ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి ఆరోగ్యశ్రీ పరిమితి 25 లక్షల పెంపు తదితర పథకాలు అమలు చేశాడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు రెడ్డి మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి  చంద్ర రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కేశవరెడ్డి యశ్వంత్ రెడ్డి మురుగేష్ వార్డ్ మెంబర్ శంకర్ సీనియర్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాంపురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మండల అధ్యక్షులు బీమా రెడ్డి



అక్షర విజేత మంత్రాలయం

నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి . అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి  0-5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి తదితరులు ఉన్నారు



# ఘనంగా నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు.

బుట్టాయగూడెం . అక్షర విజేత.

నందమూరి ఆడబిడ్డగా నారా వారి ఇంటి వెలుగుగా యువ నాయకుడు నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు కొయ్యలగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ మహిళా వ్యాపారవేత్తలకు బ్రాహ్మణి రోల్ మోడల్ గా నిలుస్తున్నారని కొనిఆడారు . బ్రాహ్మణి వ్యాపారంతో పాటుగా సామాజిక కార్యక్రమాల్లో కూడా ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, బొబ్బర చిన రాజు. మండల ప్రధాన కార్యదర్శి చిటికెన బాలగంగాధర్ తిలక్.బెల్లాన శ్రీనివాస్. ఉప్పాడ పెద్దిరెడ్డి. నిమ్మ జగదీష్.గుడిమెట్ల శేషారావు. ఆరేటి వీర పండు , గూనేపల్లి సుబ్బారావు మరియు జరదాని తేజ పాల్గొన్నారు.

# వాల్మీకి మహిళా శక్తికి మరో గర్వకారణం

**టిడిపి మహిళా నూతన జిల్లా అధ్యక్షురాలు  గుడిసె కృష్ణమ్మ**



అక్షర విజేత మంత్రాలయం

కర్నూలు జిల్లా నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన మా అక్క వాల్మీకి బిడ్డ గుడిసె ఆది కృష్ణమ్మ కి హృదయపూర్వక శుభాకాంక్షలు.ఈ కీలక బాధ్యతను మహిళా నాయకత్వానికి అప్పగించిన మన ముఖ్యమంత్రి మాన్య నారా చంద్రబాబు నాయుడు కి మరియు యువనేత మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు.ఎన్.రాఘవేంద్ర రెడ్డిమంత్రాలయం టీడీపీ ఇంచార్జ్

# "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"



చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు"గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" కార్యక్రమం నిర్వహించారు.ఈ రోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,17 వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన కల్వర్టుల,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కో-క్లస్టర్ సయ్యద్ సయ్యద్ వహబ్, యూనిట్ ఇంచార్జి పిల్లి లెనిన్,%వాీజ% వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు,17వార్డ్అధ్యక్ష,కార్యదర్సులు మచ్చా వెంకటేశ్వర్లు, నక్కా నరసింహారావు, బూత్ కన్వీనర్లు రాజేష్, పుల్లేశ్వరరావు, గోపి, 8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా, 10వ క్లస్టర్ ఇంచార్జి మస్తాన్ వలి, పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, మద్దిబోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్ ప్రమాదాలు జరగకుండా ఉండడానికి బారికేడ్లు ఏర్పాటు చేసిన ఎస్ ఐ క్రాంతి కుమార్ సిబ్బంది

అక్షర విజేత జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రహదారి ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో జీలుగుమిల్లి మండల పరిధిలోని హైవేలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాల్లో రాత్రివేళ వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా రేడియం బారికేడ్లు, స్టాపర్లు, ప్రమాద హెచ్చరిక సంకేత సూచికలను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను జీలుగుమిల్లి ఎస్సై వి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పోలీస్ సిబ్బంది పాల్గొని పనులను పూర్తి చేశారు. ఈ చర్యలతో వాహనాల వేగ నియంత్రణతో పాటు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని పోలీసులు తెలిపారు.

# పోలియో చుక్కలు పసి ప్రాణాల ఆరోగ్యానికి ఓ భరోసా

**-జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్**

**-పేట దుర్గాలమ్మ చెట్టు దగ్గర పల్స్ పోయో బూత్ లో పిల్లలకు పోలియో చుక్కలు వేసిన కూటమి నేతలు**

పాయకరావుపేట (అక్షర విజేత):



సున్నా నుంచి ఐదేళ్ల పిల్లలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమం పసి ప్రాణాల ఆరోగ్యానికి భరోసా కానున్నట్లు

ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు

తోట నగేష్ అన్నారు.పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.సుభాష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బృందావనంలో గల శ్రీ దుర్గాలమ్మ చెట్టు వద్ద ఏర్పాటుచేసిన పోలియో బూత్ లో ఆదివారం ఆయన టిడిపి నేతలతో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు తోట నగేష్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులు పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ

వరహాలు బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ గూటూరు శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ఆచంట దొరబాబు తదితర కూటమి పార్టీల నాయకులు పసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పిల్లల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని పట్టణం టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు సహా టిడిపి కూటం పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి(ఎంపిహెచ్ఈఓ) డి.నెహ్రూ,ఏఎన్ఎం విజయ కుమారి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి టీచర్ లు,హెల్త్ విజిటర్లు, వాలంటీర్లు

పాల్గొన్నారు.



# ఏలేశ్వరంలో దివ్యాంగులకు రగ్గులు పంపిణీ

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత : పట్టణంలోని క్వారీపేట ప్రాంతంలో అఖిల భారత దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఫౌండర్,జాతీయ అధ్యక్షుడు,కస్తాల సుధాకర్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది దివ్యాంగులకు ఆదివారం రగ్గుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు,కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ దివ్యాంగుల రక్షణ నిమిత్తం అన్ని వసతులతో కూడిన కమ్యూనిటీ హాల్, నిర్మాణానికి కృషి చేస్తామని దివ్యాంగుల,విద్య,వైద్య సౌకర్యాలు మెరుగుపరడానికి కూటమి ప్రభుత్వం పెన్షన్ 3వేల రూపాయలు నుండి 6వేల రూపాయలకు పెంచిందన్నారు.అలాగే కస్తాల సుధాకర్ మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లోనూ విజయం సాధించేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి అభినందనీయమన్నారు.ఇటీవల అంధుల మహిళ వరల్డ్ కప్ భారత్ కైవసం చేసుకోవడం వెనక ఎంతో కృషి దాగి ఉందన్నారు. వారిని అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నజరానా అందజేయడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, రాయుడు చిన్న,ఎండగుండి నాగబాబు,నాయకులు సామంతులు గోపి,రుచి రమేష్,దివ్యాంగుల మహిళా అధ్యక్షురాలు అంబటి రాజకుమారి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొత్స యేసు,గుడ్ల తారక వంశీకృష్ణ,బి శ్రీనివాస్,చిట్టి మణి,దివ్యాంగులు పాల్గొన్నారు.





# నక్కపల్లిలో ఘనంగా వైఎస్సార్సీపి అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-పుట్టినరోజు కేక్ కట్ చేసిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ**

నక్కపల్లి (అక్షర విజేత) :

రాష్ట్ర వైయస్సార్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రం నక్కపల్లిలో ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు సమక్షంలో

వైసీపీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయం వద్ద గల దివంగత మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆ పార్టీ శ్రేణులు అభిమానగణం ఆనందోత్సాహాల నడుమ రాష్ట్ర వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేసి అక్కడకు విచ్చేసిన అందరికీ స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడకు పెద్ద ఎత్తున విచ్చేసిన వైసీపీ శ్రేణులు సహా అభిమానగణం అభిమాన నేత జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కొద్దిసేపు సందడి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైసీపీ నేత వీశం రామకృష్ణ ఇక్కడి శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి



పేరుతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వైసీపీ శ్రేణులు మాజీ సిఎం జగన్ మోహనరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు,జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఆ పార్టీ నాయకులు సూరకాసుల గోవిందు, పొడకట్ల పాపారావు,కొప్పిశెట్టి హరి,గొర్ల గోవిందు,ఎల్లేటి



సత్యనారాయణ,అల్లాడ కొండబాబు,పోతంశెట్టి బాబ్జి,వెల్లంకి కాసుబాబు సహా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు



# పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,( అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.స్థానిక 28వ వార్డు కడకట్ల అర్బన్ హెల్త్ సెంటర్ లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వ్యయం చేసి పల్స్ పోలియో తదితర ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏసు బాబు, చాపల రమేష్, పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, మెడికల్ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే రాష్ట్రా భివృద్ధి

## - మాజీ ఎంపీ మాగంటి బాబు



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకు వెళ్తోందని మాజీ ఎంపీ మాగంటి బాబు పేర్కొన్నారు. సీనియర్ రాజకీయ నాయకులు తోట గోపి నీ ఆదివారం ఆయన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి పరామర్శించారు. మాగంటి బాబు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ లను గోపి తనయులు తోట రాజా శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాగంటి బాబు మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తోట గోపి ఇద్దరు మంచి స్నేహితులని తమ కుటుంబం తరతరాల నుంచి రాజకీయాల్లో ఉన్న తాడేపల్లిగూడెంలో అత్యంత నమ్మకమైన రాజకీయ నాయకుల్లో తోట గోపి బొలిశెట్టి శ్రీనివాసులు కుటుంబ సభ్యులుగా కలిసిపోయా రన్నారు. అలాంటి వారినీ కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నాయకులు తోట గోపి ఇద్దరు కలిసి నియోజకవర్గంలో కూటమి పటిష్టతకు కృషి చేస్తున్నారని అదేవిధంగా రాష్ట్రమంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో అభివృద్ధిలో వేగంగా ముందుకు దూసుకు వెళ్తుందని పేర్కొన్నారు. ఎంతో సౌమ్యంగా అందరినీ కలుపుకు వెళ్లే మనస్తత్వం ఉన్న బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా ఉండడం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని కితాబిచ్చారు. ఆయన వెంట యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, పైబోయిన రఘు,పుల్లా బాబి. చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, నరిసే సోమేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, రామ్ లక్ష్మణ్, బుడ్డి సాయి బాబా, కాళ్ళ గోపికృష్ణ, మద్దాల మణికుమార్, అడ్డగర్ల సురేష్, గుండుమోగుల సురేష్, కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఆదివాసీలకు 500 రగ్గులు పంపిణీ చేసిన వాకర్స్ అసోసియేషన్..




అక్షర విజేత అరకులోయ..

చలితో బాధపడుతున్న ఆదివాసీలకు సీతమ్మధారకు చెందిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహాయంతో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేసింది. 500 రగ్గులను అనంతగిరి, అరకు మండలాల్లో గిరిజనులకు అందజేశారు. అరకువేలి మండలంలోని చినలబుడు పంచాయతీ తురాయిగూడ, కరాయిగూడలో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేసిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ప్రభాకర రావు . చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలకు రగ్గులు అందజేసిన వాకర్స్ అసోసియేషన్ ను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలదేవ్ అభినందించారు. అల్లూరి వాకర్స్ అసోసియేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంతారావు ,మాజీ సర్పంచ్ పితంబర్, ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు జగన్నాధం, రామారావు ముకుందు, కొండలరావు, మొద్దు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన పొగమంచు

## -డివైడర్ ను ఢీకొని వ్యక్తికి గాయాలు

## -చికిత్స పొందుతూ మృతి

అక్షర విజేత మెంటాడ : మండల కేంద్రం మెంటాడకు చెందిన బండారి స్వామినాయుడు(35)అనే వ్యక్తి రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఆదివారం మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న స్వామినాయుడు బొర్రా గుహలు వద్ద జరుగుతున్న పనుల నిమిత్తం వెళ్లివస్తుంటాడు. ఇందులో భాగంగా ఈనెల 17న (బుధవారం రాత్రి) బొడ్డవర చేరుకునేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా



బొండపల్లి మండలం గొల్లుపాలెం వద్ద దట్టమైన పొగమంచు కారణంగా డివైడర్ మలుపును గుర్తించలేక నేరుగా డివైడర్ ను ఢీకొని పడిపోయాడు.కాలు విరిగి తీవ్ర గాయాలతో బాధపడుతున్న ఆసమయంలో ఎవరి రాకపోకలు లేకపోవడంతో పడిన చోటనే రాత్రంతా ఎముకలు కొరికే చలిలో నరకయాతన అనుభవించాడు. 18 ఉదయం(గురువారం ) జాతీయ రహదారి సిబ్బంది చావుబతుకుల మధ్య ఉన్న స్వామినాయుడును గుర్తించి బొండపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. ఈనేపథ్యంలో స్వామినాయుడు ను విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా అక్కడ మూడ్రోజులపాటు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ఆదివారం కన్నుమూశాడు. మృతుడు స్వామినాయుడు కు భార్య గౌరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతితో ఆ కుటుంబం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పిల్లలు చిన్నవాళ్ళు కావడంతో భార్య గౌరీ దుఃఖానికి అవధులు లేవు స్థానికులు సైతం కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బొండపల్లి ఎస్ ఐ మహేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలియో మహమ్మారిని నిర్మూలించడానికి

# అందరూ సహకరించాలి

## -తహసిల్దార్ అరుణ్ కుమారి



అక్షర విజేత మెంటాడ: పోలియో మహమ్మారిని రూపుమాపాలంటే అందరూ నడుం కట్టాలని తహసిల్దార్ అరుణ్ కుమారి అన్నారు. మండల కేంద్రమైన మెంటాడ గద్దిచెట్టు వద్ద ఆరోగ్య శాఖ వారు నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమానికి తహసిల్దార్ అరుణ్ కుమారి, ఎంపీడీవో సుదర్శన్ విచ్చేసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అరుణ కుమారి మాట్లాడుతూ పోలియో మహమ్మారిని నిర్మూలించాలంటే అందరి సహకారం అవసరమని పోలియో చుక్కలు మనలోనే రోగనిరోధక శక్తిని పెంచుతాయని పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఎంపీడీవో సుదర్శన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ యుద్ధ ప్రాతిపదికన పోలియో చుక్కలు వేయించడం అందరి బాధ్యత అని పోలియో రహిత రాష్ట్రంగా అందరూ కృషి చేయాలని ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేగడి రాంబాబు, ఎంపీటీసీ పత్తిపాడు కుమారి, ఏఎన్ఎం సంతు, అంగన్వాడీ టీచర్లు ఈశ్వరమ్మ, సన్యాసమ్మ, కొండమ్మ, ఆశ వర్కర్లు సుజాత, కుమారి, లక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయులు ముగడ లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు.



చిలకలూరిపేట అక్షర విజేత

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు గణపవరంగ్రామంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనిచిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ పార్టీ అధ్యక్షులు కెల్లంపల్లి అచ్చయ్య సొసైటీ అధ్యక్షులు పెంట్యాల శేషయ్య పాల్గొన్నారు

# రెండు చుక్కలు నిండు జీవితానికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి.

రామకుప్పం. అక్షరవిజేత:-



చిన్న పిల్లలను రక్షిద్దామని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం రామకుప్పం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి బల్ల గ్రామపంచాయతీ కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, రామకుప్పం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, బందార్ల పల్లి పంచాయతీలో మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ననియాల తాండ గ్రామంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆరోగ్య సిబ్బంది అంగనవాడి మరియు ఆశా వర్కర్లు ప్రతి గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో మరియు పాఠశాల భవనాల వద్ద ప్రభుత్వ కార్యాలయం వద్ద పల్స్ పోలియో చుక్కులు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గల మూడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరు తమ సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి వారిని అంగవైకల్యం నుండి కాపాడాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పలువురు అధికార పార్టీ నేతలు అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాంపురం లో ఘనంగా వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వై. ప్రదీప్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం



దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి తండ్రి కి తగ్గ తనయుడు గా ప్రజల్లో గుర్తింపు పొందడం జరిగిందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి తో కలిసి , వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు దశరథ రెడ్డి, పెట్రోల్ బంకు శీనన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతకు ముందు మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య శాలువ కప్పి సన్మానం చేయడం జరిగింది. అదే విధంగా చెట్నేహాళ్లి సర్పంచ్ అంజిని, ఎంపీటీసీ రామాంజనేయులు, అల్లింగప్ప, గంగుల మల్లికార్జున మరియు యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోగా ఎమ్మిగనూరు నియోజకవర్గం గుడికల్లు గ్రామానికి చెందిన యూత్ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి శాలువ కప్పి కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. తెలిపారు. దేవుడి దయ, ఏపీ ప్రజల ఆశీస్సులతో నిండు నూరేండ్లు సంతోషంగా ఉండాలని నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందని వివరించారు

# హెల్మెట్ లేకుంటె పెట్రోల్ ఇవ్వరు



అక్షర విజేత పెందుర్తి:: హెల్మెట్ లేని కారణంగా అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది, రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో వాహన చోదకుని అతని కుటుంబ సభ్యులకు కూడా హెల్మెట్ లేని కారణంగా సంఘటనా స్థలంలోనె ప్రాణాలు పోయాయి,దీనిని దృష్టి లొ పెట్టుకుని గోపాలపట్నం మరియు పెందుర్తి ట్రాఫిక్ సి.ఐ కే.సురేష్ పెట్రోలు బంకులొ హెల్మెట్ లేని వాహన చోదకులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్రోల్ ఇవ్వరాదన్న నియమాన్ని ఆదివారం నుండి అమలులోకి తీసుకువచ్చి ఖచ్చితంగా ఈ నియమాన్ని బంకు యజమానులు అమలు చేయాలని ఆదేశించారు,అలాగె బిఆర్టిఎస్ మద్యరోడ్డులొ ప్రయాణించేందుకు ద్విచక్ర వాహనాలు,అటోలకు, పెద్ద వాహనాలకు అనుమతి లేదన్నారు, వాహనాలను నడిపె వాల్లతో పాటుగా వెనుక కూర్చున్న వాల్లు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు,లేదంటె అపరాధ రుసుం వసూలు చేయబడుతుంది అని తెలిపారు.

# పేట పీహెచ్సీలో 86 శాతం పోలియో చుక్కల ప్రక్రియ పూర్తి

## -పి హెచ్సి వైద్యాధికారి డాక్టర్ డి.సుభాష్

పాయకరావుపేట, (అక్షర విజేత)

సున్నా నుంచి 5 ఏళ్ల పిల్లలకు దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 27 పోలియో కేంద్రాలలో 86 శాతం మేర 2765 మంది (సున్నా నుంచి 5 ఏళ్ల) పిల్లలకు పోలియో చుక్కలు వినియోగించినట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.సుభాష్ తెలిపారు.ఇక్కడి పీహెచ్ పరిధిలోని పాయకరావుపేట పట్టణం సహా మండలంలోని నామవరం, సీతారాంపురం, గుంటపల్లి గ్రామాల్లో గల 27 పోలియో కేంద్రాల ద్వారా ఈ దఫా 3098 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నది లక్ష్యం కాగా 2765 మంది పిల్లలకు పోలియో చుక్కల ప్రక్రియ పూర్తయినట్లు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుభాష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి(ఎంపిహెచ్ఈఓ) డి.నెహ్రూ,ఏఎన్ఎం విజయ కుమారి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి టీచర్ లు,హెల్త్ విజిటర్లు,వాలంటీర్లు పాల్గొన్నారు.

